ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 26, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## హైదరాబాద్ ప్రతిష్టను

# దెబ్బతీయెుద్దు

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

**ఒకే గొడుగు కిందకు విపత్తు నిర్వహణ.. యాక్షన్ ప్లాన్ 4 లోగా సిద్ధం చేయండి**

**కోడ్ ముగియగానే సన్నద్ధతపై తనిఖీలు..వర్షాల విపత్తుపై సమీక్షలో సీఎం రేవంత్**

**మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి.. సరఫరా చేయాలంటేనే భయపడాలి..**

**యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయండి.. కేసుల్లో ఎంతటివారున్నా వదలొద్దని ఆదేశం**

**వచ్చే వర్షాకాలంలో రాజధాని నగరం హైదరాబాద్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్య లు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, ఎక్కడా సరఫరాలో అంతరాయాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎవరైనా నిర్లక్ష్యం వహించి, హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిం చారు. అలాంటి వారిపై వేటు తప్పదని స్పష్టం చేశారు. చొరవతో పనిచేసే వారిని ప్రోత్సహించి, ఉన్నత స్థానాలు కల్పిస్తామని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జీహెచ్ ఎంసీ పరిధిలో వానాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.**

హైదరాబాద్, మే 25 : వచ్చే వర్షాకాలంలో రాజధాని నగరం హైదరా బాద్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్య లు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, ఎక్కడా సరఫరాలో అంతరాయాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎవరైనా నిర్లక్ష్యం వహించి, హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిం చారు. అలాంటి వారిపై వేటు తప్పదని స్పష్టం చేశారు. చొరవతో పనిచేసే వారిని ప్రోత్సహించి, ఉన్నత స్థానాలు కల్పిస్తామని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జీహెచ్ ఎంసీ పరిధిలో వానాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులతో సవీ ుక్షించారు. హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వివిధ విభాగాలను ఒకే గొడు గు కిందకి తెస్తూ విపత్తు నిర్వహ ణ వ్యవ స్థను రూపొందించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని ఒక యూనిట్ గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని చెప్పారు. వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులూ పని చేసేలా ఉండాలన్నారు. ఒక్కో విభాగం నుం చి ఒక్కో అధికారి విపత్తు నిర్వహణకు బాధ్య త వహించాలని స్పష్టం చేశారు. జూన్ 4 లోగా సంబంధిత ప్రణాళిక సిద్ధం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. నగరంలోని నాలాల్లో పూడిక తీసే విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, తీసిన పూడికను గుర్తించిన క్వారీ ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ఓపెన్ సెల్లార్ గుంతల వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వాటికి బారికేడింగ్ ఉండేలా ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలను పాఠాలుగా తీసుకొని, అలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో నాలాల సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభిం చాలని చెప్పారు. సమస్యాత్మక నాలాల దగ్గర రోజూ క్లీనింగ్ చేపట్టాలని

(మిగతా 2వ పేజీలో)



# రాజ్‌కోట్‌లో పెను విషాదం

## టీఆర్‌పీ గేమ్ జోన్‌లో భారీ అగ్ని ప్రమాదం

## నలుగురు చిన్నారులు సహా 27 మంది మృతి

రాజ్‌కోట్: గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. వేసవి సెలవులు, వారాంతం కూడా కావడంతో సరదాగా ఆడుకునేందుకు వెళ్లిన నలుగురు చిన్నారులు సహా మొత్తం 27 మంది అగ్ని ప్రమాదానికి బలయ్యారు. నానా-మవా రోడ్డులోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో సాయంత్రం 4.30 గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. అందరూ ఆటల్లో మునిగి ఉన్న వేళ ఆ ప్రాంతాన్ని ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. దీంతో, అందులో చిక్కుకుపోయిన వారంతా హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని దాదాపు ఐదుగంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ప్రమాదంతోపాటు బలమైన గాలులు వీస్తున్న కారణంగా ఫైబర్ డోమ్ పూర్తిగా కుప్పకూలింది. దీంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. శిథిలాలను యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నట్లు రాజ్‌కోట్ కలెక్టర్ ప్రభావ్ జోషి చెప్పారు. ఇప్పటి వరకు 27 మృతదేహాలను వెలికితీశామన్నారు. పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టడానికి కూడా వీలు లేకుండా ఉన్నాయన్నారు. మృతదేహాలను, క్షతగా త్రులను

(మిగతా 2వ పేజీలో)



2లో

## జలవనరుల పరిరక్షణకు వాటర్ కమిషన్: ఉత్తమ్



## ముగిసిన ఆరోదశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్

**ఉదయం 7 గంటల నుంచి**

**సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్**

2లో



## మంత్రి ఉత్తమ్‌పై నమ్మకముంది: బండి సంజయ్

నల్లగొండ: తెలంగాణలో తక్కువ సమయంలో రెట్టింపు వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందన్నారు బీజేపీ ఎంపీ బండి సంజయ్. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్‌కు ఓటు వేశారని అన్నారు. మేధావులందరూ బీజేపీకే ఓటు వేస్తారని చెప్పుకొచ్చారు. కాగా, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బండి సంజయ్ నల్గొండలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఆఫీసులో బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలను గెలుస్తుంది. ప్రజల కోసం కొట్లాడి జైలుకు పోవడానికి బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేయలేదు. బీఆర్ఎస్ పార్టీ వ్యవసాయాన్ని సర్వనాశనం చేసింది. అదే పంథాను కాంగ్రెస్ అమలు చేస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో తరుగు లేకుండా కొనలేదు. బోనస్ ఇస్తామని ఇవ్వలేదు. అవినీతి అక్రమాలకు సివిల్ సప్లై శాఖ అడ్డాగా మారింది. కాళేశ్వరం తర్వాత అతిపెద్ద అవినీతి సివిల్ సప్లై శాఖలో జరిగింది. ఆ శాఖ నష్టాల్లో ఉండటానికి కారణం ఏంటి?. మధ్యవర్తిగా ఉన్న సివిల్ సప్లై శాఖ ఎందుకు నష్టాల్లో ఉంది. కొందరు కాంగ్రెస్ నాయకులు శాఖను అడ్డం పెట్టుకుని అవినీతి చేస్తున్నారు.



2లో

## మాకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారా? నిరూపిస్తే రాజీనామా

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

## బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమకు నోటీసులు



2లో



2లో

## ఎన్డీయేకి లభించే స్థానాల సంఖ్య అంతకంతకు మెరుగవుతోంది: మోదీ

**ఓటింగ్ ముగిసిన తర్వాత**

**సోషల్ మీడియాలో స్పందించిన ప్రధాని మోదీ**

**ఇండియా కూటమికి ఓటు వేస్తే**

**వ్యర్థమని ప్రజలు గ్రహించారంటూ ట్వీట్**

# తానేమీ ధనవంతుడు కాకపోయినా... నలుగురికి సేవ చేయాలన్నదే ఆయన లక్ష్యం

**సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం పేరిట ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన మహమ్మద్ షరీఫ్**

**గత 38 ఏళ్ళు గా నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తూ సహాయం పొందిన వారి ముఖంలో చిరునవ్వే నాకు గొప్ప బహుమతి**

**అసెంబ్లీలో అటెండర్ గా 18 సంవత్సరాలు పనిచేశాను తిరిగి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అటెండర్ ఉద్యోగం తిరిగి పొందుతాననే ధీమా.!**

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో సామాజికవేత్త మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ప్రత్యేక ఇంటర్వ్యూ**

**షరీఫ్ నీ చిన్నతనం నుంచి ఎన్నో పనులు చేసుకుంటూ వస్తున్నావు చదువు ఎందుకు మధ్యలో ఆపినావు**

చిన్ననాటి నుండి కుటుంబం కోసం తోడబుట్టిన వాళ్ల కోసం చదువు మధ్యలో నే ఆపేసి , లారీ క్లీనర్ గా, ఎండాకాలంలో గోలీ సోడాలు, ఐస్ క్రీములు, అమ్ముతూ నా కుటుంబానికి సహాయంగా ఉన్న

**చిన్న వయసులోనే సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఏర్పాటు చేసి ఆనాటి నుండే సేవా కార్యక్రమాలు మొదలు పెట్టావు ఈ ఆలోచన ఎలా వచ్చింది**

సంస్థాన్ నారాయణపురం లో చిన్నతనంలోనే 13 ఏళ్ల వయసులో సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఏర్పాటు చేసి, తన అభిమాన నటుడు సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మిత్రులతో కలిసి పండ్లు, బ్రెడ్లు ,పేద ప్రజలకు పంచేవాన్ని ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వీర అభిమానిగా రాజీవ్ గాంధీ, 2, వ వర్ధంతి నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, జయంతి లకు వర్ధంతి లకు ప్రజలకు ఆ రోజుల్లోనే పండ్లు పంచే కార్యక్రమాలను నిర్వహించాను నేటికీ కొనసాగిస్తూనే ఉన్నాను

**సంస్థాన్ నారాయణపురం గ్రామంలోనే కాకుండా మండలంలోని అనేక మసీదులకు మరమ్మతులకు అభివృద్ధికి కృషి చేశావు నీకు ఆర్థికంగా ఎవరు సహాయపడ్డారు**

మసీదుల మరమ్మతులకు నిధులు సేకరిస్తూ, తనకున్న రాజకీయ నాయకుల, ఆర్థికంగా బలంగా ఉన్న మైనార్టీ వ్యాపారస్తుల, పరిచయాలతో నారాయణపూర్ , వాయిల్లా పల్లి, జనగం, మునుగోడు మండలాల్లో మసీదులలో బోర్లు వేయించడం, మసీదులకు మైక్ సెట్ లను అందజేయడం , ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఇలా ఎన్నో చేశాను ఇక ముందు కూడా చేస్తూనే ఉంటాను

**గ్రామంలోని పేద మైనారిటీలకు పెళ్లిళ్లకు ఎన్నో కార్యక్రమాలకు సహాయం అందించారని చెప్తారు ఎలాంటి సహాయాలు చేశారు**

గ్రామంలోని పేద మైనార్టీల పెండ్లిలకు బియ్యం అందజేశాను, మైనార్టీ ప్రజలకు అండగా నిలిచాను మైనార్టీ సోదరుడి ఇల్లు కాలిపోతే అండగా నిలబడి తన ఇంటి వస్తువులను ఇప్పించగలిగాను ఇలా నాకు తోచిన సహాయం సహకారాలు అందించాను అది నాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తాను

**కరోనా విపత్కర పరిస్థితుల్లో ఊరికి వేలాది మాస్కులు అందజేశారు, అన్నదానాలు చేశారు ఎవరూ చేయలేని పని చేశారని అంటున్నారు మీరేమంటారు**

కరోనా సమయంలో కులమతాలకు అతీతంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు స్థానిక విలేకరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేలాది మాస్కులు తెప్పించి గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలకు నా వంతు బాధ్యతగా అందజేశాను, కరోనా సమయంలో నాకు శక్తి ఆ భగవంతుడే ఇచ్చాడు





**ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు మీరు ఏర్పాటు చేస్తారు కులమతాలకతీతంగా చేస్తారా.! ప్రజా ప్రతినిధుల మెప్పు కోసమా.!**

రంజాన్ మాసంలో ప్రజా ప్రతినిధులను, గ్రామ ప్రజలను పిలిచి ఎన్నో ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేశాను గ్రామ ప్రజలకు అందర్నీ పిలిచి కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తాను, నేను ఈ కార్యక్రమం చేసిన నాకు కులమతాలకు అతీతంగానే ప్రతి కార్యక్రమం నిర్వహిస్తాను

**మీరు ఎన్నో సంవత్సరాలుగా సేవ చేస్తున్నారు సేవతోపాటు ప్రభుత్వ అధికారులకు సన్మానాలు ఎందుకు చేస్తారు**

గ్రామంలోని వృద్ధులకు చేతి కర్రలు, చలికాలంలో దుప్పట్లు, పంచుతూ ఉంటాను టీచర్స్ డే నాడు టీచర్లకు సన్మానం చేస్తా డాక్టర్స్ డే, డాక్టర్లకు సన్మానం చేస్తా వృద్ధుల దినోత్సవం, వికలాంగుల దినోత్సవం నాడు వృద్ధులకు ,వికలాంగులకు సన్మానం చేస్తా, మహిళా దినోత్సవం నాడు గ్రామ మహిళలకు సన్మానాలు చేస్తూ, గ్రామంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు, సన్మానం చేస్తూ,వారిని ప్రోత్సహిస్తా, వారు గ్రామానికి సేవ చేస్తారు కదా అనే నమ్మకం, గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తే వారిని ప్రోత్సహిస్తూ వారిని సన్మానం చేస్తా,

**ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కూడా ఏమన్నా సహాయ సహకారాలు అందించారు**

ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి మెంబర్గా పనిచేశాను అప్పటినుంచి విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన వారికి కూడా సహాయ సహకారాలు అందించాను చాలా కార్యక్రమాలు నిర్వహించాను ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందించాను

**ఎన్నో సంవత్సరాలుగా దాదాపు 13 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు మీకు గుర్తింపు వచ్చిందా ఏమైనా అవార్డులు అందుకున్నారా.!**





నేను చేసే సేవా కార్యక్రమాలు 13 సంవత్సరాలుగా చేసుకుంటూ పోతున్న నాకు ఏ అవార్డు రాలేదు ఏ సంస్థ నన్ను గుర్తించలేదు ఏ నాయకుడు నన్ను అభినందించలేదు, నేను చేసే ఈ చిరు సహాయానికి లబ్ధి పొందిన వారి ముఖంలో ఆనందం చూడడమే అదే నాకు పెద్ద అవార్డు అని నా ఉద్దేశం

**మీరు ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తివి కావు మీ పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిపిస్తున్నావు మరి సేవా కార్యక్రమాలు ఎందుకు చేస్తున్నావ్ నీకు డబ్బు ఎలా సమకూరుతుంది**

నాకు చిన్నతనం నుంచి సేవా కార్యక్రమాలు అలవాటు చేసుకున్నాను 38 సంవత్సరాలుగా ఇతరులకు సహాయం చేస్తూనే ఉన్నాను, నా పిల్లలు కూడా ప్రభుత్వ విద్యనే చదువుతున్నారు నాకు సహాయం చేయడంలో ఆనందం ఉంది ఆ తృప్తి నాకు చాలు పేదలకు సహాయం చేస్తే నా కుటుంబాన్ని ఆ అల్లా చూసుకుంటాడు అనే నమ్మకం నాకుంది నా పిల్లలు కూడా బాగా చదువుతారు ఇదంతా అల్లా దయ

**మొదటినుంచి మీరు కాంగ్రెస్ పార్టీ అభిమాని మరి ఈ మధ్యన పార్టీలు ఎందుకు మారుతున్నారు పదవి కోసమా.!డబ్బు కోసమా.!**

నేను కాంగ్రెస్ వీరాభిమానుని వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో వైయస్సార్ పార్టీలో చేరి పని చేశాను, జిల్లా మైనార్టీ నాయకుడిగా ఎదిగాను, గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరాను, మొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను నేను ఏ పార్టీలో ఉన్న నా గ్రామం కోసం..నేను చేసే సేవ కార్యక్రమాలు చేస్తూనే ఉంటాను

**మీ భార్య ఆరోగ్యం బాగాలేదని తెలిసింది ఎలా ఉంది మంచి వైద్యం అందిస్తున్నారా**

నా భార్య ఆరోగ్యం బాగాలేదు గత కొన్ని రోజులుగా హాస్పిటల్లో చికిత్స పొందుతుంది మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2.50.000/ ఎల్ఓసి అందజేసినారు హాస్పిటల్ లో వైద్యం మంచిగా అందిస్తున్నారు



**అసెంబ్లీలో 18 సంవత్సరాలు పనిచేశారు మంచి ఉద్యోగం ఎందుకు పోయింది తిరిగి తెచ్చుకోలేకపోయారా**

అసెంబ్లీలో అటెండర్ గా 18 సంవత్సరాలు సేవలందించాను ఏ కారణం చేతనో నా ఉద్యోగం పోయింది నాకు ఉద్యోగం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాకు వస్తుందని ధీమాతో ఉన్నాను తప్పకుండా మళ్ళీ అటెండర్ ఉద్యోగంలో చేరుతాను అనే నమ్మకం నాకుంది

**ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు. రాజకీయంగా కూడా బలంగా పనిచేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధిగా అవకాశాలు ఇస్తే చేస్తారా**

నాకు సేవ చేయాలనే ఉంది ప్రజలు అవకాశం ఇస్తే ఏ పదవి ఇచ్చినా వారికి సేవ చేస్తా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ పదవులు అప్పజెప్పిన ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు అప్పజెప్పిన తప్పకుండా పని చేస్తా నా ప్రజలకు సేవ చేస్తా



## హైదరాబాద్
# ప్రతిష్టను దెబ్బతీయొద్దు

ఆదేశించారు. తాను కూడా కోడ్ ముగియగానే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, వర్షాల విపత్తును ఎదుర్కొనే విషయంలో వివిధ విభాగాల సన్నద్ధతను పరిశీలిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ విషయంలో చాలా చురుకుగా పని చేయాలని కోరారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు టీజీ న్యాబ్ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పదం విన్నా, వాటిని సరఫరా చేయాలన్నా భయపడే స్థాయిలో చర్యలుండాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోకి వచ్చే గంజాయి, డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌ను నాశనం చేయాలన్నారు. అవసరమైతే యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అందుకు అవసరమైన సమస్త వనరులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని ప్రకటించారు. డ్రగ్స్ కేసుల్లో సెలబ్రిటీలు ఉన్నా, ఇంకా ఎంత పెద్దవారున్నా ఉపేక్షించవద్దని నార్కొటిక్ సహా వివిధ విభాగాల పోలీసులకు చెప్పారు. రేవంత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రావడం ఇదే ప్రథమం.





# చేవెళ్లలో రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం

సరూర్ నగర్, వార్త మిర్రర్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రంజిత్ రెడ్డి ని సరూర్నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని మహేందర్ యాదవ్, బేర బాలకిషన్(బాలన్న ), బోయిని శంకర్ యాదవ్(డివిజన్ అధ్యక్షులు ). నల్లేంకి ధనరాజ్ గౌడ్ (రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ) మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా రంజిత్ రెడ్డి గెలుపు కోసం సరూర్నగర్ డివిజన్లో ఉన్న 70 పోలింగ్ బూత్ లలో కార్యకర్తలు అందరూ అంకితభావంతో పనిచేశారన్నారు. సరూర్నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి రంజిత్ రెడ్డి కి గెలుపుకు అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. రంజిత్ రెడ్డి గెలవడం ఖాయమని సందర్భంగా వారు ఆశా భావం వ్యక్తం చేశారు.



## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:నల్లగొండ ఖమ్మం వరంగల్ యం ఎల్ సి గా తీన్మార్ మల్లన్న కు ఓటు వేయాలని చిట్యాల లో పట్టభద్రుల ను ఓట్లు అడుగుతున్న కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిట్యాల,పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నల్లగొండ,జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షుడు చిట్యాల,కౌన్సిలర్స్ రెమిడాల లింగస్వామి,బెల్లి సత్తయ్య, జిల్లా ప్రయివేట్ స్కూల్స్ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డికాంగ్రెస్ నాయకులు ఎర్పుల పరమేష్ ,రెమిడాల మధు, బొబ్బలి రాంరెడ్డి సిలివేరు శేఖర్ బూర్గు కృష్ణయ్య, శ్రవణ్ రెడ్డి,అమరోజు, నాగంపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మాజీ ఉప సర్పంచ్ కీ.శే .గుమ్మి బుచ్చిరెడ్డి సతీమణి దమయంతి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గుమ్మి బుచ్చిరెడ్డి, దమయంతి దంపతులు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం డి జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ , దమయంతి వారి కుమారులు వెంకట పాపిరెడ్డి, రాంరెడ్డి ( కెడ్రాయ్ వైఎస్ చైర్మన్), రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు, వనపర్తి వెంకటేశ్వర్లు,వనమా వెంకటేశ్వర్లు, కోమటి రెడ్డి రాంరెడ్డి,సామ దామోదర రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు రణధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ శంషాబాద్చిన్న గోల్కొండ సొసైటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ యువ నాయకుడు. గుర్రం రణధీర్ రెడ్డి జన్మదిన శనివారం పురస్కరించుకొని ఆయన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పెద్ద తుప్పర అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు వృద్ధులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు గుంటి ప్రవీణ్, నజరుద్దీన్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ఎప్పుడు కృషి చేసే నాయకుడు రణధీర్ రెడ్డి అని పేదలకు ఇలాంటి కష్టం వచ్చినా ముందుండి సహాయం చేయడం జరుగుతుందని అలాంటి యువ నాయకుడు జన్మదినం సందర్భంగా వృద్ధులకు స్వచ్ఛందంగా అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలిపారు గుంటి సుభాష్ తుప్పర రమేష్, సంజీవరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలల పనులు వెంటనే పూర్తి చేయాలి

మందమర్రి మే 25: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు, సకాలంలో పూర్తి చేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని గుడిపల్లి వెంకటాపూర్ ఎమ్మెల్యే కాలనీ, పొన్నారం, మామిడిగట్టు గ్రామపంచాయతీలను సందర్శించి, అక్కడి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులను పర్యవేక్షించి, తొందరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా మామిడి గట్టు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే వివేక్ బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

మందమర్రి మే 25: వార్త మిర్రర్ ప్రతినిధి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ రైతులను గాలికి వదిలేసి, విదేశాల్లో సేద తీర్చుకుంటున్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలోని బబ్బెరచిలక, దేవులవాడ, పారుపల్లి, అలగామ్, గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివార ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడంలో జాప్యం జరుగుతుందని, మరల వర్షాలు పడితే రైతులు మరింత నష్టపోతారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెన్నూరు నియోజవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ తండ్రి ఆసుపత్రిలో క్లిష్ట పరిస్థితుల్లో పరిస్థితిలో ఉన్నప్పటికీ, ఆయన ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, సకాలంలో వడ్లు కొనుగోలు కేంద్రాల నుండి తరలించి, రైతులకు న్యాయం చేశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నియోజకవర్గానికి వచ్చి, రైతులకు న్యాయం చేసేలా లేదని, కనీసం అధికారులైన మళ్లీ వర్షాలు పడకముందే, వడ్లను కొనుగోలు కేంద్రాల నుండి లారీలతో తరలించి, రైతులకు అన్యాయం జరగకుండా, న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి బిఆర్ఎస్ పార్టీ అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ వారి వెంట బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, వారికి న్యాయం చేస్తూ, రైతులను కాపాడుకుందాం అని ప్రభుత్వ అధికారులను,



మిల్లర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, మాజీ సర్పంచ్ గోనె సత్యనారాయణ రావు, మండల యువజన అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు ఆసంపల్లి సంపత్ కుమార్, నాయకులు సందీప్ రెడ్డి, డి మల్లయ్య, బాపు, అనిల్ రెడ్డి, శంకర్, మధుకర్, యోగానంద్, చకినారపు అజయ్ లు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్

**-సుమారు 12 లక్షల రూపాయల సొత్తు స్వాధీనం**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి**



మందమర్రి మే 25: వార్త మిర్రర్ ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల పోలీస్ జోన్ పరిధిలో జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు పాల్పడుతున్న దొంగల ముఠాని అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 12 లక్షల రూపాయల సొత్తును స్వాధీనం నేర్చుకోవడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్ , ఐజి తెలిపారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెషన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నస్పూర్ మండలం ప్రశాంత్ నగర్ కి చెందిన పాగిడి కార్తీక్, మంచిర్యాల పట్టణం గాంధీనగర్ చెందిన తాటికొండ స్వామి చరణ్, బెల్లంపల్లి మండలం లక్ష్మీపురం చెందిన పుప్పాల రాహుల్, నస్పూర్ మండలం సుందరయ్య కాలనీ చెందిన గన్నారం మధుకర్, బెల్లంపల్లి మండలం కోమటి చేను చెందిన కుర్సింగా ఈశ్వర్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి కి చెందిన మాడావి రాము, తిర్యాణి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన వెద్మ ప్రవీణ్ లు జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బులు సంపాదించడానికి దొంగతనాలు పాల్పడ్డారని తెలిపారు. నేరస్థులు పగటిపూట మోటార్స్ సైకిల్ పై తిరుగుతూ, తాళం వేసి ఉన్న ఇండ్లను గమనించి, రాత్రిపూట ఆ ఇండ్లలోకి వెళ్లి, తాళం పగలకొట్టి, దొంగతనం చేసే వారు అన్నారు. గత కొన్ని నెలలుగా




జిల్లాలోని రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, హాజీపూర్, సిసిసి పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. దొంగలించిన సొమ్మును మధుకర్ అనే నేరస్తుని ద్వారా అమ్మి, వచ్చిన డబ్బులను పంచుకొని, వాటితో జల్సాలు చేసేవారని వివరించారు. పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఈ ముఠాలోని కొంతమంది మంచిర్యాలలోని గాంధీనగర్ తాటికొండ స్వామిచరణ్ ఇంటి వద్ద ఉన్నారనే సమాచారంతో పోలీసులు దొంగలను అదుపులోకి తీసుకున్నారుని తెలిపారు. పోలీస్ విచారణలో నేరస్తులు వారి నేరం అంగీకరించారన్నారు. మిగతా సభ్యులు మంచిర్యాల పట్టణంలో తమ వద్ద ఉన్న దొంగ సొమ్మును అమ్మడానికి ఆటో లో మంచిర్యాలకు వెళుతుండగా, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాతనపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా, పోలీసులను చూసి భయపడి, ఆటోను వెనక్కి తిప్పి, పారిపోతుండగా, పోలీసులకు అనుమానం వచ్చి, వారిని వెంబడించి, కుర్మపల్లి ఎక్స్ రోడ్ వద్ద వారిని అదుపులోకి తీసుకొని, విచారించగా నేరం అంగీకరించినట్లు వివరించారు. వీరి వద్ద నుండి 9,22,000 రూపాయల విలువగల బంగారు ఆభరణాలు, 60 వేల రూపాయల విలువగల వెండి ఆభరణాలు, 50 వేల రూపాయల విలువగల బైక్, 1,20,000 రూపాయల విలువగల ఎల్ఈడి టీవీ, హోమ్ థియేటర్, 20,000 విలువగల గిటార్ మొత్తం 11,72,000 దొంగ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నేరస్తుల నేర వివరాలను సైతం వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నేరస్తులను రిమాండ్ తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాసీపేట 2 గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐటీయూసీ ధర్నా**

**-అధికారులు హామీతో ఆందోళన విరమణ**



మందమర్రి మే 25: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని కాసీపేట -2 గని కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గని మేనేజర్ కార్యాలయం ఎదుట విధులు బహిష్కరించి, ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల నిరసన నేపథ్యంలో యూనియన్ నాయకులతో కాసీపేట గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ లు చర్చలు జరిపి, కార్మికుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, అధికారులు హామీ ఇచ్చిన మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో జరిగే ఉద్యమాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గనిలో వెంటనే మ్యాన్ రైడింగ్ ప్రారంభించి, కార్మికులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు. గనిలో కాలం చెల్లిన ఎస్డిఎల్ యంత్రాలతో గనికి ఉత్పత్తి రావడంలేదని, అదేవిధంగా ఎస్డిఎల్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం సైతం క్షీణిస్తుందని, వెంటనే దానికి నూతన ఎస్డిఎల్



యంత్రాలను తీసుకురావాలన్నారు. మైనింగ్ స్టాప్ కొరత తో సైతం ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని, సరిపడా మైనింగ్ సర్దార్ లను నియమించుకోవాలన్నారు. పనిలో ఉత్తరం వైపు వెంటిలేషన్ మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కార్మిక ఉపయోగపడాల్సినటువంటి బాత్రూంలు శుభ్రంగా లేక దుర్వాసన రావడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పెర్మనెంట్ స్కావెంజర్ ని నియమించాలన్నారు. మహిళా ఉద్యోగినీలకు టాయిలెట్లు నిర్మించాలని, కార్మికుల ద్విచక్ర వాహనాలు నిలుపుటకు అందుబాటులో, సరిపోయి బైక్ షెడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ సామాగ్రి భద్రపరచుకోవడానికి అన్ని వసతులతో కూడిన రెస్ట్ హాల్ నిర్మించాలన్నారు. ఈ అండ్ ఎం విభాగంలో పనిచేస్తున్న టెండాల్ కార్మికులకు ఎస్కార్ట్ వాహనాన్ని ఉపయోగించే సమయంలో ఉపయోగించే పది టన్నులు, ఐదు టన్నుల నైలాన్ స్వింగులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ నుండి బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేసే టబ్ లకు రక్షణ కు ఉపయోగించే డి లింక్ లు, హుక్ లు, వీల్ లు, పెడస్టల్ లు, 20ఐ75 నోట్ బోల్టులు అందుబాటులో ఉంచాలన్నారు. గనిలో ఫ్యాన్ ఆపరేటర్లకు గది నిర్మించాలని, గని చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని, మెయిన్ రోడ్ నుండి గని వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు సిఎంపిఎఫ్ చిట్టీ లు సైతం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు ఎండి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల వెంకటేష్, గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, నాయకులు బొద్దుల వెంకటేష్, చంద్రయ్య, నీలయ్య, సురమల్ల వినయ్ కుమార్, గని కార్మికులు పాల్గొన్నారు.




# గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 23వ తేదీన అక్రమంగా 6 కిలోల గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను పట్టుకొని వారిని జైలు కి పంపడం జరిగిందని రాయికల్ పోలీస్ లు తెలిపారు మరియు గతంలో వారి వద్ద నుండి గంజాయి ని కొనుగోలు చేసి, ఇతరులకు కొంత లాభానికి అమ్ముతున్న కోరుట్ల పట్టణానికి చెందిన మానాల అక్షిత్ (21) మరియు మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన మెండే నివేద్(19) లను ఈ రోజు జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు జప్తు చేసి, నిందితులను కోర్టులో హాజరు పరచనైనది అని రాయికల్ ఎస్ ఐ అజయ్ తెలిపారు.



## 27న, శేషు సార్ సంస్మరణ సభ

## పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం అనే అంశంపై సెమినార్

మిర్యాలగూడ, మే :- 25 (వార్త మిర్రర్)ఈనెల 27న కామ్రేడ్ శేషు సంస్మరణ సభ సందర్భంగా పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం అనే అంశంపై స్థానిక మిర్యాలగూడలోని యుటిఎఫ్ భవన్లో సెమినార్ ఉంటుందని శేషు మిత్ర మండల సభ్యులు తెలిపారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఫాసిజం ప్రమాదకరంగా మారిందని ఈ అంశంపై సమగ్ర విశ్లేషణ అందించడానికి వీక్షణ సంపాదకులు ఎన్ వేణుగోపాల్ ముఖ్య వక్త గా హాజరవుతున్నారనిప్రజా సంఘాలు విద్యావంతులు మేధావులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మాజం హుస్సేన్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, బిక్షమయ్య, డాక్టర్ రాజు, హరికృష్ణ, నారాయణ రెడ్డి, గులాం అహ్మద్, నాయుడు, సుదర్శన్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు





# లూజు విత్తనాలు కొనుగోలు చేయెద్దు

## -ఏఈఓ ముత్యం తిరుపతి -

మందమర్రి మే 25బీ వార్త మిర్రర్ ప్రతినిధి రైతులు అధికృత లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విడి విత్తన సంచులను కొనుగోలు చేయవద్దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. శనివారం మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకొని, ఆ రసీదును విత్తన సంచిని, పంట కోత కోసే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తన బస్తీ మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, లాట్ నెంబర్, ఫోన్ నెంబర్, ఏరియా తదితర వివరాలు పొందుపరచబడి ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా విత్తన ప్యాకెట్ తయారి, చెల్లుబాటు తేదీలను చూసుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా అనాధీకృత విత్తనాలు, విడి విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత మొలక గట్టి శాతాన్ని పరీక్షించి, విత్తన సంచిపై పొదుపరిచిన వివరాలతో పోల్చి చూసుకోవాలని, ఏమైనా తేడా ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే, డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫిరోజ్, రాయమల్లు, మహేందర్, ప్రసాద్, రమేష్, మల్లారెడ్డి, సురేష్, మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.



# నేషనల్ బ్యాడ్మింటన్ అండర్ 15 విభాగంలో జాతీయ విజేతకు 50వేల స్కాలర్షిప్ అందజేసిన కియోస్పోర్ట్స్

మిర్యాలగూడ, మే 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణానికి చెందిన వి.శశాంక్ ఈనెల 15 నుండి 18 వరకు గోవాలో జరిగిన అండర్ -15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో ఆల్ ఇండియా విజేతగా నిలిచారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ 50,000 రూపాయలను శశాంక్ ప్రొఫెషనల్ కెరియర్ లో ముందుకు వెళ్లడానికి కేయోస్పోర్ట్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాలు విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# పదిలో అత్యంత ప్రతిభ..
# విద్యార్థులకు రిలయన్స్ బహుమతుల ప్రదానం

శంకర్పల్లి: మే 25: (వార్త మిర్రర్):శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో 2023-2024 సంవత్సరం బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పదవ తరగతి చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ యాజమాన్యం శనివారం బహుమతులు, సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. సంజన, శరణ్య, దియా తబుసం, హరీశ్వర్ రెడ్డి, సాక్షిత్ రెడ్డి, సాయి చరణ్, పల్లవి, హర్షిత, కీర్తి లు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా రిలయన్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతిభా వంతులైన గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారు మరింత ఉన్నత స్థానాలను ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రాజు, గణేష్, ఆనంద్, పట్టాభి, గంగరాజు, భాస్కర్, రాణి, శ్రీవాణి పాల్గొన్నారు

# గాయపడిన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి

**-రక్షణ లేకుండా పనులు చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-సిఐటియు జిల్లా కార్యదర్శి దూలం శ్రీనివాస్**



మందమర్రి మే 25: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వి కాంతారావు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహానికి లోనై, తీవ్ర గాయాల పాలు అయ్యాడని, వెంటనే కాంతారావుకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాంతారావు నివాసానికి వెళ్లి, ఆయనను పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో మే 22న విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కాంతారావు కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు కావడం జరిగిందని తెలిపారు. కాంతారావు కు జరిగిన ప్రమాదం కారణం అధికారుల నిర్లక్ష్యమే అని ఆరోపించారు. దీనికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలని డిమాండ్ చేశారు. కార్మికుడికి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించి, వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస రక్షణ పరికరాలు సైతం ఇవ్వకుండా, చాలా ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహింప చేస్తున్నారని, దీని ఫలితంగా కార్మికులు ప్రమాదలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రక్షణ విషయాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని, కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలని, అదేవిధంగా ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంధం మహేందర్ లు పాల్గొన్నారు.

# జగిత్యాల డిఎం హెచ్ ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి
# ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి :మే,25: అగ్రకుల దుర అహంకారంతో జగిత్యాల జిల్లాలో 104 అంబులెన్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కొప్పుల రాజ్ కుమార్ మరణానికి కారణమైన జగిత్యాల డిఎం హెచ్ఓ పుప్పాల శ్రీధర్ వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 104 అంబులెన్స్ డ్రైవర్ కొప్పుల రాజ్ కుమార్ డిఎమ్ హెచ్ ఓ వేధింపులు భరించలేక శుక్రవారం విధులు నిర్వహిస్తు గుండె పోటు తో మరణించగా శనివారం మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని 104 సిబ్బంది తో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా రాజ్ కుమార్ ను పుప్పాల శ్రీధర్ వేధిస్తూ చేయకూడని పనులు చేయిస్తూ డ్రైవర్ వృత్తి కాకుండా బాత్రూంలు టాయిలెట్లు క్లీన్ చేయిస్తూ అతడిని తీవ్ర ఒత్తిడికి గురి చేశాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు ఈ పనులు చేయకుంటే మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడని రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ముందు వాళ్ళ బాధను తెలిపారన్నారు కుల వివక్ష చూపించి దళిత ఉద్యోగి చావుకు కారణమైన జగిత్యాల డిఎంహెచ్ పుప్పాల శ్రీధర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను కోరారు లేని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాయితి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి మెట్టు దాస్ ప్రధాన కార్యదర్శి ఎనుగంటి రాజేష్104 అంబులెన్స్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు యాష్వాల ప్రకాష్ జిల్లా అధ్యక్షుడు నక్క శేఖర్ భాస్కర్ సరిత సైపోద్దిన్ హేమలత శ్రీలత లీల పాల్గొన్నారు

# పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ మే 25 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ కేంద్రంలోని బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ,పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కోరుతూ శనివారం నాడు నియోజకవర్గ ప్రైవేట్ ఉద్యోగాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,దేవరకొండ అభివృద్ధి మీతోనే సాధ్యం అని చెప్పిన మాట తూచా తప్పకుండా పనిచేస్తా అని ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని ఆయన అన్నారు.గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్న ఒంటరిగా పోటీ చేసి ఒక లక్ష అరవై వేల పై చిలుకు ఓట్లు సంపాదించి బిఆర్ఎస్ అభ్యర్థిని గడగడ లాడించాడు తీన్మార్ మల్లన్న అని ఇప్పుడు వారికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం అండగా ఉంది అని వారు తెలిపారు.ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పట్టువదలని విక్రమార్కుడు తీన్మార్ మల్లన్న అని తీన్మార్ మల్లన్న సాధారణ కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పట్టబద్రుడు అని ఉద్యోగ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎంప్లాయి ఫ్రెండ్లీ విధానం దేశానికే గర్వకారణం అని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతును రాజు చేయటామే ధ్యేయంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గత ప్రభుత్వాలు ఏ విదంగా పరిపాలించాయో తెలంగాణ ప్రజలకు తెలుసు అని ఆయన అన్నారు. నియోజకవర్గ పట్టభద్రులు, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనిస్, పట్టణ మాజి సర్పంచ్ పున్నా వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్,రూక్మా రెడ్డి,పాప నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



నిడమనూరు మే 25 వార్త మిర్రర్ : వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఎం పార్టీ నిడమనూరు మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న దని, వామపక్షాలు బలపరిచిన తీన్మార్ మల్లన్నకు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 2 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ లు కోరారు. శనివారం నిడమనూర్ లో విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు లేక, నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవి తాలతో ప్రభుత్వం ఆడుకుందని, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, కాలయాపన చేసి పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వాన్ని అధికార నుంచి దించేసిన చరిత్ర పట్టభద్రులదే నని వారన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం %ఎతీం% ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలని వారు ఆకాంక్షించారు. నిరుద్యోగుల పక్షాన తమ గలాన్ని వినిపించే సత్తా గలిగిన తీన్మార్ మల్లన్నకు ఉందని, మాయమాటలతో, మరొకసారి మోసం చేయడానికి వస్తున్న బిజెపి, బి ఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి గెలిపించాలని వారు కోరారు. అనంతరం నిడమనూరులో పట్టభద్రులను ఓట్లు అడుగుతూ తీన్మార్ మల్లన్న గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిమండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్ , తోటపల్లి బాల నారాయణ, వింజమూరు పుల్లయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్యదర్శులపై
# అసహనం వ్యక్తం చేసిన డిపిఓ సురేష్ మోహన్

శంకర్పల్లి: మే 25: (వార్త మిర్రర్):ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరవేయుటలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని డిపిఓ సురేష్ మోహన్ హెచ్చరించారు. శనివారం శంకర్పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో గల స్మశానవాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీలను డిపిఓ సందర్శించారు. అనంతరం డిపిఓ మాట్లాడుతూ తడి పొడి చెత్తలను వేరు చేయాలన్నారు. ప్లాస్టిక్ ను బ్యాన్ చేసి పారిశుధ్య నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఎంపీవో, ఏపీవో, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.



# ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఇన్చార్జి
# భీమ్ భరత్ లను కలిసిన శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్పల్లి: మే 25: (వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం నగరంలోని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని మరియు నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్ లను విడివిడిగా మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ శేరి అనంత్ రెడ్డి, నాయకులు బలవంత రెడ్డి, ప్రశాంత్ కుమార్, నసిరుద్దీన్, మల్లికార్జున్, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.



## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ

శంకర్‌పల్లి: మే 25: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సుమారు మూడు గంటల పాటు రాజకీయ సామాజిక అంశాలపై చర్చించారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ తెలిపినట్టు ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.



## ఉట్లపల్లి గ్రామంలో అక్రమంగా నిలవచేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ స్వాధీనం

మిర్యాలగూడ, మే 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రెండు ఇండ్లలో అక్రమంగా నిల్వచేసిన 40 క్వింటాళ్ల (పిడిఎస్) ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ ఆర్ఐ సురేందర్ సింగ్ తెలిపారు. గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య, నారాయణలు గత కొంతకాలంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించడంతో వారి వారి ఇండ్లలో నిల్వచేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.



## చందంపేట మండల కేంద్రంలో శేఖర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



చందంపేట మే 25 వార్త మిర్రర్ :చందంపేట మండల కేంద్రానికి చెందిన కొండ్రపల్లి చంద్రశేఖర్ గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి శేఖర్ చేసిన సేవలు మరువలేని అని, మండలంలో పార్టీ కరుడుగట్టిన నేతగా కొండపల్లి శేఖర్ అని ఆయన అన్నారు. మండల కేంద్రంలో మంచి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.వారితో పాటు చందంపేట మండల అధ్యక్షులు జర్పుల భద్య నాయక్, ఎంపీపీ పార్వతి చందు నాయక్, జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, ఏఎంసి మాజీ ఛైర్మన్ వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,ఎంపీపీ బిక్కు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ మల్లయ్య, మాజీ సర్పంచ్ అనంతగిరి, ఎండి సాధిక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారెడ్డిపల్లిలో ఈదురుగాలుల బీభత్సం


భూదాన్ పోచంపల్లి మే25( వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లాభూదాన్ పోచంపల్లి మండల ధర్మారెడ్డిపల్లిగ్రామంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులు బీభ త్సం సృష్టించాయి. బలమైన ఈదురుగాలులకు 13 ఇళ్లు ధ్వంసమయ్యాయి. గ్రామానికి చెందిన సుర్వి ముత్యాలు, గంగపురం వెంకటయ్య, ఆమనగంటి బాలయ్య, సుర్వి యాదయ్య, రాజన్న పర్వతాలు, మాడుగుల హరిబాబు, కాటేపల్లి మల్లయ్య, కొమిరె యాదయ్య, రత్నం బిక్షం, కాసుల సత్తయ్య, గుడు గుంట్ల మధు, ఆమనగంటి శంకరయ్య ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. కరెంట్ స్తంభం కూలి టాటాఏస్ వాహనంపై పడడంతో వాహనం అద్దాలు పగిలాయి. విద్యుత్ స్తంబాలు కూలిపోవ డంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# నాన్నకు ప్రేమతో

### నాన్న పై ఉన్న ప్రేమతో తండ్రి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కుమారులు

### నీళ్ల బ్రదర్స్ ని అభినందిస్తున్న గ్రామ ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన నీళ్ల నరసింహ గౌడ్ వృత్తిరీత్యా కల్లు గీత కార్మికుడు 13 సంవత్సరాల నుంచి కల్లుగీతా కార్మికుడిగా కుటుంబ బాధ్యతలు మోస్తూ , నీళ్ల నరసింహ కు నలుగురు సంతానం , ముగ్గురు కుమారులు, ఒక్క కుమార్తె, వీరికి ఉన్నత చదువులు చదివించి, కూతురు పెళ్లి చేసి కుమారుల పెళ్లిళ్లు చేసి వారు ఆర్థికంగా స్థిరపడేలా కృషి చేశారు, తన జీవనాధారం కల్లుగీతా కార్మికులుగా నిరంతరం కష్టపడుతూ నారాయణపూర్ మండల గీత పనివారుల సంఘం అధ్యక్షునిగా 18 సంవత్సరాలు గౌరవ అధ్యక్షునిగా, సేవలందించారు, గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్న నరసింహ, పిల్లల్ని బాగా చదివించాలని లక్ష్యంతో తనకు వయసుకు మించి కూడా కల్లుగీతా కార్మికులుగా కొనసాగారు, పెద్ద కుమారుడు నీళ్ల లింగస్వామి గౌడ్ ని వ్యాపారంలో స్థిరపడేలా చేశారు, చిన్న కుమారులని నీళ్ల అశోక్ గౌడ్ నీళ్ల రమేష్ గౌడ్ లని ఉద్యోగంలో స్థిరపడేలా చేశారు, కూతురు పెళ్లి ఉద్యోగస్తునికి ఇచ్చి పెళ్లి చేశాడు, తన కుటుంబ బాధ్యతలను మోస్తూ పిల్లల సంతోషాన్ని చూస్తూ సంతోషంగా గడిపే నీళ్ల నరసింహ గౌడ్ ను వయసు పైబడింది తాటి చెట్లు ఎక్కడం వృత్తిని బందు చేయాలని ఎన్నిసార్లు కుమారులు, కూతురు చెప్పిన నీళ్ల నరసింహ గౌడ్ వినలేదు. నా అరకొర సంపాదన పిల్లలకు ఉపయోగపడుతుందని ఆశతో కళ్ళు గీత వృత్తిని 75,సంవత్సరాల వయసులో కూడా గీతా వృత్తిని ఆపలేదు..వయసు పైబడడంతో కాళ్లు చేతుల్లో బలం లేక ,తాడిచెట్టు పైనుంచి జారీ మృతి చెందాడు, తమ కోసం తన తండ్రి చేసిన త్యాగాన్ని కష్టాన్ని కుమారులు మరవక నాన్నకు ప్రేమతో.. తమ వ్యవసాయ క్షేత్రంలో తన తండ్రి కీర్తిశేషులు నీళ్ల నరసింహ గౌడ్ సంవత్సరికం నాడు విగ్రహావిష్కరణ చేపట్టారు, తమ తండ్రి మీదున్న ప్రేమని మరువని




కుమారులు నీళ్ల లింగస్వామి గౌడ్ నీళ్ల అశోక్ గౌడ్ నీళ్ల రమేష్ గౌడ్ తన తండ్రిని దేవుడు లాగా కొలిచి తన తండ్రి విగ్రహాన్ని తమ వ్యవసాయ క్షేత్రంలో నిలిపారు, తమ తండ్రి విగ్రహావిష్కరణ తెలుసుకున్న సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు కుమారులని అభినందిస్తున్నారు,

## పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

వార్త మిర్రర్, చింతపల్లి మే 25చింతపల్లి మండలం మాల్ గ్రామంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ,పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న గెలుపును కోరుతూ శనివారం నాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాస భాస్కర్ చింతపల్లి మండలం మాల్ గ్రామంలో ప్పట్టభద్రుల ఇంటికి పార్టీ శ్రేణులతో వెళ్లి కరపత్రం అందించి అభ్యర్ధులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని అఖండ మెజారిటీతో గెలిపిద్దామని ఆయన అన్నారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్న ఒంటరిగా పోటీ చేసి ఒక లక్షకు పైగా ఓట్లు సంపాదించి బిఆర్ఎస్ అభ్యర్థిని గడగడ లాడించిన తీన్మార్ మల్లన్న అని, ఇప్పుడు వారికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం అండగా ఉంది అని వారు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పట్టువదలని విక్రమార్కుడు తీన్మార్ మల్లన్న అని తీన్మార్ మల్లన్న సాధారణ కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పట్టబద్రుడు అని ఉద్యోగ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎంప్లాయి ఫ్రెండ్లీ విధానం దేశానికే గర్వకారణం అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతును రాజు చేయటామే ధ్యేయంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గత ప్రభుత్వాలు ఏ విదంగా పరిపాలించాయో తెలంగాణ ప్రజలకు తెలుసు అని ఆయన అన్నారు.



నియోజకవర్గ పట్టభద్రులు, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నని మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ మాస భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇప్పటికే మూర్తి యాదవ్ వెల్ సెటిల, అయిపోయారని ఆయన సన్నిహితులు విమర్శలు

విశాఖపట్నం వార్త మిర్రర్ మీడియా ప్రతినిధులు నేను చెప్పిందే రాసుకోవాలి అన్న చందంగా పీతల మూర్తి యాదవ్ హుకుం చలాయిస్తున్నారు. తన వార్డులోని సమస్యలను వదిలేసి విశాఖ ఎంపీ భూములు కబ్జా చేశారని, అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, మంత్రులు అది చేస్తున్నారని ఇది చేస్తున్నారని నిత్యం కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రెస్ మీట్ లు పెట్టి ఊదరగొట్టడం, వాటిపై మీడియా ప్రతినిధులు అతనిని ప్రశ్నించకుండా పతాక శీర్షికలో ప్రచురించడం, చానల్స్ లో ప్రసారం చేయడం పరిపాటిగా మారింది. మీడియానే ఆధారంగా చేసుకుని ఇప్పటికే మూర్తి యాదవ్ వెల్ సెటిల్ అయిపోయారని ఆయన సన్నిహితులు విమర్శలు వినిపిస్తున్న మాట తెలిసిందే. ఈ నేపథ్యంలో అతనిపై పలు ఆరోపణలు విమర్శలు వెలుగులోకి వచ్చిన విషయం విధితమే. అయితే అతని వ్యవహారాలు బయట పెట్టినందుకు విశాఖ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి దేవర శంకర్ పై మూర్తి యాదవ్ అనుచరులు దాడి చేయడం కలకలం సృష్టిస్తున్న తరుణంలో, ఎప్పటిలాగే మూర్తి యాదవ్ శనివారం ఉదయం సి ఎస్ జవహర్ రెడ్డి కుమారుడు ఉత్తరాంధ్రలో భూములు కబ్జా చేశారని పౌర గ్రంథాలయంలో శనివారం ప్రెస్ మీట్ పెట్టారు. ఎప్పటిలాగే పెద్దగా అరుస్తూ ప్రెస్ మీట్ ప్రారంభించగా విలేకరులు అతన్ని అడ్డుకొని, ఎంవీపీ స్టేషన్ లో నమోదు అయిన కేసు మీద ప్రశ్నల వర్షం కురిపించారు. ఇతరుల అవినీతి కబ్జాపై మీరు మాట్లాడుతుంటారని, మీ మీద మాట్లాడితే దాడులు చేయిస్తారా అంటూ విలేకరులు అతనిని నిలదీశారు. ఒక్కసారిగా మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో అవాక్కైన మూర్తి యాదవ్ సమాధానాలు చెప్పకుండా కూర్చున్న వ్యక్తి లేచిపోయి అర్ధాంతరంగా ప్రెస్ మీట్ ముగించి అక్కడి నుండి పారి పోయారు. అనంతరం ఎప్పటిలాగే తాను చాలా నిజాయితీపరుడునని



శ్రీరంగనీతులు చెబుతూ, సి ఎస్ జవహర్ రెడ్డి కుమారుడు ఉత్తరాంధ్రలో 800 ఎకరాల భూములను కబ్జా చేస్తున్నాడని ప్రెస్ మీట్ లో మాట్లాడాల్సిన వివరాలను మూర్తి యాదవ్ వాట్సాప్ లలో విడుదల చేశారు. గతంలో కూడా పోర్ట్ స్టేడియం వెనుక దేవస్థానం పోర్టు భూములను కాశీ విశ్వనాథ్ కబ్జా చేసి భారీ వెంచర్ వేశారని ప్రెస్ మీట్ పెట్టి మూర్తి యాదవ్ గగ్గోలు పెట్టిన విషయం తెలిసిందే. తర్వాత కాశీ విశ్వనాథ్ ఆయనని ప్రసన్నం చేసుకోవడంతో ఇక మరల మూర్తి దానిపై ప్రెస్ మీట్ పెట్టలేదు. ఇప్పుడు సిఎస్ జవహర్ రెడ్డి అతనిని ప్రసన్నం చేసుకోవడానికే ప్రెస్ మీట్ పెట్టారని, ఈయన బాగోతం తెలిసిన విలేకరులు బహిరంగంగానే అంటున్నారు.

## విశాఖలో అయ్యనార్ ఆపరేషన్ సక్సెస్.. 48 గంటల్లోనే ఇంటికి చేరారు బాధితులు

విశాఖపట్నం వార్త మిర్రర్ అయ్యనార్ ఆపరేషన్ సక్సెస్.. 48 గంటల్లోనే ఇంటికి చేరారు బాధితులు. కాంబోడియాలో చిక్కుకున్న విశాఖ బాధితులకు సీపీ రవిశంకర్ అయ్యనార్ బాసటగా నిలిచారు. సైబర్ క్రైమ్ గ్యాంగ్ చేతిలో చిత్రహింసలకు గురైన వారిని విశాఖకు రప్పించి శభాష్ అనిపించుకున్నారు. ఇంతకీ.. కంబోడియాలో విశాఖ వాసులు ఎందుకు చిక్కుకున్నారు?.. వారిని రప్పించేందుకు అయ్యనార్ చేసిన ఆపరేషన్ ఏంటి?%ొసైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజుకో రూటులో నేరాలు చేస్తూ రెచ్చిపోతూనే ఉన్నారు. రూట్ చేంజ్ అంటూ.. ఇప్పుడు కొత్త పంథా ఎంచుకున్నారు. ఉద్యోగాల పేరుతో భారతీయులను వాళ్ల దేశాలకు తీసుకెళ్లి.. మన కంటిని మన వేళ్లతోనే పొడిచే ప్రయత్నం చేస్తున్నారు. అవును.. సరిగ్గా ఇలాంటి కేసే విశాఖలో వెలుగులోకి వచ్చింది. కాంబోడియాలో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు చేశారు విశాఖ పోలీసులు. ఒక వ్యక్తి ఫిర్యాదుతో కంబోడియా గ్యాంగ్ డొంకనే పెకిలించారు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్. ఈ కేసులో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్ బాగోతాన్ని గుర్తించడమే కాదు.. మానవ అక్రమ రవాణా కోణాన్ని వెలికి తీశారు. ఇక.. ఈ కేసులో ఇప్పటికే విశాఖకు చెందిన ముగ్గురు ఏజెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా వివరాలు, వారి మోసాలపై %జూ% రవిశంకర్ అయ్యానార్ దృష్టి సారించారు. కొందరు విశాఖ ఏజెంట్లు.. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో 150 మంది నిరుద్యోగులను పంపడంతో కాంబోడియా గ్యాంగ్ నిర్బంధించినట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లిన తర్వాత భారతీయుల వీసాలు చించివేయడంతో ఆ కేటుగాళ్ల ఉచ్చులో పడుతున్నారని.. ఇలా.. దేశవ్యాప్తంగా కంబోడియా గ్యాంగ్ చేతిలో సుమారు 5వేల మంది చిక్కుకున్నట్లు దర్యాప్తులో తేలడం ఆశ్చర్యం కలిగిస్తోంది.వివిధ రాష్ట్రాల వారిని తీసుకెళ్లి నిర్బంధించినట్లు వెల్లడైంది. అంతేకాదు.. మనవాళ్లకు పలు రకాల స్కామ్‌ల్లో ట్రైనింగ్ ఇచ్చి.. మనదేశంపైనే సైబర్ ఎటాక్ చేయిస్తుండడం సంచలనంగా మారింది. ఇక.. కంబోడియా గ్యాంగ్ మన వాళ్లను అక్కడికి ఎలా తీసుకెళ్తున్నారు?.. మనవాళ్లతో సైబర్ నేరాలు ఎలా చేయిస్తున్నారు? ఆ గ్యాంగ్ గుట్టు ఎలా



రట్టు చేశారు?.. అనే కీలక విషయాలను వెల్లడించారు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో విశాఖ ఏజెంట్లు నిరుద్యోగులను కంబోడియా ఏజెంట్లకు అమ్మేస్తున్నారన్నారు. ఇలా చేయడం ద్వారా విశాఖ ఏజెంట్లకు కంబోడియా గ్యాంగ్ ఒక్కొక్కరికి 50వేలు చొప్పున ఇస్తున్నారని తెలిపారు.మొత్తంగా.. కంబోడియా కేటుగాళ్ల కేసులో విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ ఆపరేషన్ సూపర్ సక్సెస్ అయింది. కంబోడియాలోని ఇండియన్ ఎంబసీ సహకారంతోనే 48 గంటల్లో బాధితులను తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్నారు. ఇక.. దేశ వ్యాప్తంగా జరిగిన సైబర్ స్కామ్‌కు సంబంధించి డొంక కదిలించేందుకు సిద్ధమవుతున్నారు విశాఖ పోలీసులు.

## హజరత్ బాబా సయ్యద్ తాజుద్దీన్ షా ఖాద్రి (ర.అలై) లి 34వ చందనోత్సవము

విశాఖపట్నం వార్త మిర్రర్ ఏరాడలో ప్రసిద్ధి చెందిన లైట్ హౌస్ ప్రక్క న జరుగుతున్నహజరత్ బాబా షేక్ ఫరీద్ షక్కరలజ్ (ర. అలై) చిల్లా షరీఫ్: యారాడ లైట్ హౌస్ ప్రక్కన 26-05-2024 తేదిన సా? 6:30 ని?లకు ఖురాన్ ఖాని జరుగును. రాత్రి 11:30 ని?లకు హజరత్ బాబా షేక్ ఫరీద్ షక్కరంజ్ (ర అలై) చిల్లా షరీఫ్ దగ్గర గంధం కలుపబడును. రాత్రి 12:05 గం॥లకు హజరత్ బాబా సయ్యద్ తాజుద్దీన్ షా ఖాద్రి (ర.అలై) గుసుల్ (మజార్' శుద్ధి) చేయుట రాత్రి 02:00 గం?లకు చిల్లా షరీఫ్ ఉన్న గంధమును ఆ ప్రదేశంలో ఊరేగింపు హజరత్ బాబా సయ్యద్ తాజుద్దీన్ షా ఖాద్రి గారి మజారికి గంధము పూయుట జరుగును. తెల్లవారి 5:30 గం॥లకు ఫజర్ నమాజ్ తరువారత చాదర్ వేయుట. పూల అలంకరణ మరియు ఫాతీమా జరుగును. తేది 27-05-2024 ఉదయం 7:00 గం॥ల నుండి సాయంత్రం 7:30 గం॥ల వరకు (లంగర్ఖానా) ప్రసాద కార్యక్రమము జరుగును. ఈ కార్యక్రమమునకు భక్తులు అందరు' ఆహ్వానితులై




హజరత్ బాబా సయ్యద్ తాజుద్దీన్ షా ఖాద్రి గంధంలో పాల్గొని వారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాము. యారాడ దర్గా కమిటీ వక బోర్డ్ సంస్థ



## అక్కెనపల్లి వీరయ్య- ఇందిర ఆదర్శ దంపతులకు 30 వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన

### జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, కె. నర్సింగ్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసాయినాథ్ కాలనీ నివాసి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, అక్కనపల్లి  వీరయ్య– ఇందిర గార్ల ఆదర్శ దంపతులకు 30వ పెండ్లి రోజు సందర్భంగా అక్కెనపల్లి వీరయ్య నివాసంలో కేకు కట్ చేయించి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు  ఈ సందర్భంగా  మిత్రులు మాట్లాడుతూ వీరయ్య – ఇందిర మంచికి మానవత్వానికి నిలువెత్తు  నిదర్శనమని, గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యానికి, విద్యకు, ఇతర పనులపై నగరానికి వచ్చిన బంధువులను మిత్రులను ఇంటికి ఆహ్వానించి అన్నం పెట్టి పంపే ఆదర్శ దంపతులని, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే సూక్తిని పాటించే ఆదర్శ దంపతులు,  అక్కనపల్లి వీరయ్య –ఇందిర అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి గణేష్ సాగర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్, అక్కనపల్లి గిరీష్ కుమార్, అక్కనపల్లి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

### -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 25పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఊదరి శ్రీనివాస్ మాట్లాడుతూగత పది సంవత్సరాల కాలంగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు కోసం, ప్రశ్నించే గొంతుకగా రాజీ పడకుండా, భయపడకుండా, కేసులకు సైతం భయపడకుండా  జైళ్ళ పాలై ప్రజా గొంతుకగా నిలిచిన తీన్మార్ మల్లన్నను గెలిపించాల్సిన బాధ్యత పట్టభద్రుల పైన ఉందన్నారు. ఎన్నికలకు ముందే తన పేరుతో తన భార్య పేరుతో ఉన్న ఆస్తులన్నీ ప్రభుత్వ పరం చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడని, అతని ఆదర్శానికి బహుమతిగా ప్రతి పట్టభద్రుడు తీన్మార్ మల్లన్నకు పట్టం కట్టాలని, గతంలో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేసే ముందు తమ ఆస్తులను ప్రభుత్వ పరం చేసిన చరిత్ర ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.ప్రజల పక్షాన ముఖ్యంగా యువతరం పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తాపత్రయపడిన ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తి శాసనమండలిలో ఉంటే ప్రధానంగా నిరుద్యోగ సమస్యపై తన గళం విప్పుతాడని అట్టడుగు వర్గాల ప్రజల కోసం, ముఖ్యంగా రైతాంగం వ్యవసాయ కూలీలు మహిళలు యువజన సమస్యల పైన ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఉండే అవకాశం ఉన్నందున అధికార పార్టీ తరఫున నిలబడుతున్నందున ప్రభుత్వ నేతలతో మాట్లాడి ఆయా ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అవకాశం ఉన్నందున ప్రతి పట్టభద్రుడు లోతుగా ఆలోచన చేసి ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు కోరారు.



## పిడుగు పడి తాటి చెట్టుకు అంటుకున్న అగ్ని.

### రాగోజిపేట గ్రామంలో సంఘటన

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి మే 25: జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామంలో శనివారం రోజున ఉరుములు మెరుపులు మెరిసి వినయ్ కుమార్ అనే వ్యక్తికి చెందిన ఇంటి ముందు గల తాటి చెట్టు పై పిడుగు పడి మంటలంటుకున్నాయి. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మేడిపల్లి మండలంలోని దమ్మనపేట గ్రామానికి చెందిన లస్మవ్వ అనే మహిళ కు చెందిన ఇల్లు  గాలి వాన బివాస్తవానికి ఇంటి పై కప్పు పూర్తిగా ఎగిరిపోయయి.  దీంతో ఆమె నిరాశరాశులయ్యారు. పశువుల కొరకు నిర్మించిన పశువుల కొట్టం పైకప్పులు గాలి బివస్తానికి  ఎగిరిపోయినాయి. కల్వకోట గ్రామంలో ఈ గాలి బిభ స్తానికి చెట్లు విరిగి వైర్ల మీద పడి కరెంటు స్తంభాలు విరిగిపడినాయి. అంతేకాకుండా వల్లంపల్లి నుంచి కల్వకోటకు  వచ్చే మార్గమధ్యంలో చెట్టు విరిగి పడింది. ప్రయాణికులకు ఎలాంటి కలగకుండా ఉండడానికి రాత్రి సమయం అని చూడకుండా జెసిబి సహాయంతో చెట్టును  తొలగించిన గ్రామ మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి రాజ్యం.

## ఎల్ఐసీ నుంచి కొత్త ప్లాన్.. భారీ ఆదాయం.. ప్రీమియం, నియమాలు ఏంటి




దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ సరికొత్త ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి భారీ లాభాలను పొందుతారు. %హా×జ% ఈ కొత్త ప్లాన్ పేరు లైఫ్ ఇన్సరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఇండెక్స్ ప్లస్. ఈ పథకం పెట్టుబడిదారులు క్రమ పద్ధతిలో ప్రీమియం చెల్లించాల్సిన వ్యక్తుల కోసం..%దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ సరికొత్త ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి భారీ లాభాలను పొందుతారు. %హా×జ% ఈ కొత్త ప్లాన్ పేరు లైఫ్ ఇన్సరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఇండెక్స్ ప్లస్. ఈ పథకం పెట్టుబడిదారులు క్రమ పద్ధతిలో ప్రీమియం చెల్లించాల్సిన వ్యక్తుల కోసం ఉద్దేశించబడింది. ఎల్ఐసీ ఈ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే ఇది మొత్తం పాలసీ కాలవ్యవధికి పొదుపుతో జీవిత బీమా కవరేజీని అందిస్తుంది. ఎల్ఐసీ ఈ ప్రత్యేక ప్లాన్ గురించి తెలుసుకోండి. లాక్ ఇన్ పీరియడ్ ఎంతకాలం ఉంటుందిఈ కొత్త పథకం లాక్ ఇన్ పీరియడ్ 5 సంవత్సరాలు. అప్పుడు పాలసీదారు కొన్ని నిబంధనలు, షరతులకు లోబడి యూనిట్లను పాక్షికంగా ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. ఎల్ఐసి సమాచారం ఇస్తూ వార్షిక ప్రీమియం శాతంగా లెక్కించబడిన హామీ అదనపు మొత్తాన్ని మిగిలిన పాలసీ సంవత్సరాల తర్వాత యూనిట్ ఫండ్‌కు జోడిస్తుంది.బీమా ప్లాన్ కోసం పాలసీదారుడి వయస్సు కనీసం 90 రోజులు ఉండాలి.అయితే పాలసీదారుని మొత్తాన్ని బట్టి వయస్సు 50 లేదా 60 సంవత్సరాల వరకు ఉండవచ్చు.90 రోజులు, 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పాలసీదారుల కోసం, ప్రాథమిక బీమా మొత్తం వార్షిక ప్రీమియం కంటే 7 నుండి 10 రెట్లు వరకు నిర్ణయించబడుతుంది.బీమా పాలసీ ప్రీమియం



పాలసీదారుడి వయస్సు ఆధారంగా నిర్ణయించబడుతుంది.ప్రీమియం ఎంత ఉంటుంది?వార్షిక ప్రీమియం ఆధారంగా బీమా పథకం గరిష్టంగా 25 సంవత్సరాలు, కనిష్టంగా 10 నుండి 15 సంవత్సరాలు ఉంటుంది.పాలసీ వ్యవధి ప్రీమియం చెల్లింపు వ్యవధితో సరిపోలడం చాలా ముఖ్యం.మీరు వార్షిక చెల్లింపు చేస్తే, మీరు 30 వేల రూపాయలు చెల్లించాలి.6 నెలలకు ఒకసారి చెల్లించే వారు రూ.15,000 చెల్లించాలి.త్రైమాసిక స్థిర ప్రీమియం రూ. 7,500, నెలవారీ ప్రీమియం రూ. 2,500 ఉంది.మీరు ఈ 2 ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చుఈ స్కీమ్‌లో పాలసీదారులు ప్రీమియంను పెట్టుబడి పెట్టగల రెండు ఫండ్‌ల మధ్య ఎంపికను కలిగి ఉంటారు అందించే రెండు ఎంపికలు ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్, ఫ్లెక్సీ స్మార్ట్ గ్రోత్ ఫండ్.ఈ ఫండ్‌లు ప్రధానంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ 100 ఇండెక్స్ లేదా ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 ఇండెక్స్‌లో భాగమైన ఎంచుకున్న స్టాక్‌లలో పెట్టుబడి పెడతాయి.పాలసీ హోల్డర్లు మొదట్లో ఒక ఫండ్‌ని ఎంచుకుని, ఆ తర్వాత వారి అవసరానికి అనుగుణంగా మారవచ్చు.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## అలోవేరా జ్యూస్ తయారీతో అదిరిపోయే లాభాలు.. నెలనెలా లక్షల్లో ఆదాయం

ముఖ్యంగా సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాదంతా మంచి ఆదాయం ఇచ్చే వ్యాపారాల వైపు యువత ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ సామర్థ్యంతో వ్యాపారాన్ని నిర్వహించాలనుకునే వారు నెలనెలా లక్షల్లో ఆదాయాన్ని పొందాలని కోరుకుంటూ ఉంటారు. కాబట్టి అలోవెరా జ్యూస్ తయారీ యూనిట్ ద్వారా లక్షల్లో ఆదాయం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.  అలోవేరా అంటే కలబంద, మన రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఈ మొక్క ఉంటుంది.ప్రస్తుత రోజుల్లో యువత ఉద్యోగం కంటే వ్యాపారమే మేలని భావిస్తుంది. అయితే వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారు మంచి వ్యాపారాల కోసం అన్వేషిస్తూ ఉన్నారు. బంపర్ ఆదాయం వచ్చే అవకాశం ఉన్న వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాదంతా మంచి ఆదాయం ఇచ్చే వ్యాపారాల వైపు యువత ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ సామర్థ్యంతో వ్యాపారాన్ని నిర్వహించాలనుకునే వారు నెలనెలా లక్షల్లో ఆదాయాన్ని పొందాలని కోరుకుంటూ ఉంటారు. కాబట్టి అలోవెరా జ్యూస్ తయారీ యూనిట్ ద్వారా లక్షల్లో ఆదాయం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలోవేరా అంటే కలబంద, మన రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఈ మొక్క ఉంటుంది. అయితే ఈ మొక్క ద్వారా శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, మినరల్స్ అందించవచ్చని చాలా మందికి తెలియదు.అలాగే ఈ మొక్కకు యాంటీబయాటిక్, యాంటీ ఫంగల్ వంటి లక్షణాలు ఉన్నాయి. కలబందకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అలోవెరా జ్యూస్ తయారీ వ్యాపారం చాలా లాభదాయకంగా ఉంటుంది.  కాబట్టి అలోవేరా జ్యూస్ వ్యాపారాన్ని పెట్టాలంటే ఎంత పెట్టుబడి కావాలి? వంటి విషయాలను ఓ సారి తెలుసుకుందాం.అలోవేరా జ్యూస్ వ్యాపారానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) అలోవెరా జ్యూస్ బిజినెస్ ప్రాజెక్ట్ కాస్ట్ రూ.26.56 లక్షలుగా ఉంది. అయితే పెట్టుబడిదారుడు కేవలం రూ.2.66 లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.



మిగిలిన మొత్తాన్ని ఫైనాన్స్ చేయవచ్చు. మీకు రూ. 18.90 లక్షల టర్మ్ లోన్ లభిస్తుంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం రూ. 5 లక్షలు ఫైనాన్స్ చేస్తారు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఉద్యోగ్ ఆధార్ నమోదు, ఉత్పత్తి బ్రాండ్ పేరు అవసరం అవుతుంది. అలోవేరా జ్యూస్ తయారీ వ్యాపారం నుంచి సంవత్సరానికి రూ. 13 లక్షల కంటే ఎక్కువ సంపాదించవచ్చు. మొదటి సంవత్సరంలో దాదాపు రూ.3.03 లక్షల లాభం ఉంటుంది. రెండో ఏడాది రూ.4.15 లక్షలు, మూడో ఏడాది రూ.7.76 లక్షలు లాభం ఉంటుంది. దీని తరువాత, ఈ లాభం వేగంగా పెరుగుతుంది. ముఖ్యంగా ఐదో సంవత్సరంలో దాదాపు రూ.13.88 లక్షల లాభం ఉంటుంది.

## రైళ్లలో ప్రయాణించేటప్పుడు మహిళలకు ఎలాంటి హక్కులు ఉంటాయో తెలుసా

మీరు భారతీయ రైల్వేలలో ప్రయాణించినప్పుడల్లా మీ హక్కులు, రైల్వే నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ ప్రయాణీకుల కోసం రైల్వే అనేక నిబంధనలను రూపొందించింది. దీంతో ప్రజల రాకపోకలు సులభతరంగా మారాయి. అదేవిధంగా రైల్వే కూడా మహిళల కోసం అనేక నియమాలను రూపొందించింది.. మీరు భారతీయ రైల్వేలలో ప్రయాణించినప్పుడల్లా మీ హక్కులు, రైల్వే నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ ప్రయాణీకుల కోసం రైల్వే అనేక నిబంధనలను రూపొందించింది. దీంతో ప్రజల రాకపోకలు సులభతరంగా మారాయి. అదేవిధంగా రైల్వే కూడా మహిళల కోసం అనేక నియమాలను రూపొందించింది. ఇందులో మహిళలు ఒంటరిగా ప్రయాణించి టిక్కెట్టు పొందలేకపోతే వారికి ఎలాంటి హక్కులు లభిస్తాయి? వారి కోసం ఎన్నో నిబంధనలు రూపొందించారు. ఇలాంటి హక్కులు సామాన్యులకు అస్సలు తెలియవు. అందువల్ల ఈ నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.రైల్వేలో మహిళా కోటాలో 45 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుంది. దీనితో పాటు 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కూడా ఈ మహిళలతో ప్రయాణించవచ్చు. ఆమె మహిళల కోటాలో మాత్రమే ఉంటారు. ఇంతకుముందు స్లీపర్ క్లాస్‌లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయం ఇప్పుడు ఏసీలో కూడా అందుబాటులోకి వచ్చింది.రైలులో ప్రయాణించేటప్పుడు మహిళలు ఈ హక్కులుట్రైన్‌లో రిజర్వేషన్లు లేకుంటే లేదా టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తే టీటీఈ మహిళలను రైలు నుంచి దించలేరు. భారతీయ రైల్వే చట్టం ప్రకారం, మహిళ తన రైలు ప్రయాణాన్ని కొన్ని షరతులతో కొనసాగించడానికి అనుమతించబడింది. ఇది కాకుండా, రైలులో ఒక మహిళ ఒంటరిగా ప్రయాణిస్తుంటే, ఆమె టీటీఈతో మాట్లాడి తన సీటును మార్చవచ్చు. రైళ్లలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు మరిన్ని హక్కులు ఉన్నాయి. అయితే ఒక మహిళా ప్రయాణికురాలు రైలులో ప్రయాణిస్తుంటే టిక్కెట్టు లేకుంటే, అటువంటి పరిస్థితిలో ఆమెను




రైలు బోగీ నుండి బయటకు దించలేరు. తదుపరి స్టేషన్‌లో టికెట్ పొందమని మహిళకు విజ్ఞప్తి చేయవచ్చు. స్త్రీ వద్ద డబ్బు లేకపోతే ఆమెపై ఎలాంటి ఒత్తిడి చేయడానికి వీలు లేదు. ఈ చట్టం 1989లో రూపొందించబడింది. రాష్ట్రపతి నుంచి పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ అవార్డు పొందిన మహిళలకు ఛార్జీలలో 50 శాతం రాయితీ ఇస్తారు. ఇది కాకుండా యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల భార్యలకు కూడా ఛార్జీలలో రాయితీ లభిస్తుంది. 182 హెల్ప్‌లైన్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో మహిళలు భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి



## బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో  గెలిపించాలి

### స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 25భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి   ఆధ్వర్యంలో వరంగల్– ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా చౌటుప్పల్ లోని 9, 10, 11, 12, 13 ,19 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్సీ ఓటర్లను కలుస్తూ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, గోశిక పురుషోత్తం, కడవేరు పాండు, బుడ్డా సురేష్, ఉప్మాగుల శ్రీశైలం, బడుగు కృష్ణ, పొడుగు శ్రీశైలం గజం ఆనంద్, దండే సత్తిరెడ్డి, బొంగు పాండు, గోశిక నరహరి, చింతకింది సంపత్, గోషిక భావనరుషి, గోశిక ధనుంజయ, వరగంటి భానుప్రకాష్, బింగి వంశీనాథ్, కొండే కోటేశ్వరి, డాకూరి గీత తదితరులు పాల్గొనడం జరిగినది



## నెలకు రూ.25 వేల జీతం వస్తే మీరే కోటీశ్వరులు.. పెట్టుబడి సమయంలో ఆ జాగ్రత్తలు మస్ట్

సగటు నెలవారీ జీతం కేవలం రూ.25,000 అయినప్పుడు కోటి రూపాయలు ఆదా చేయడం సాధ్యమేనా? అనే అనుమానం చాలా మంది ఉంటుంది. అయితే చాలా కాలం పాటు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టగలిగితే రూ.కోటి సంపాదించడం పెద్ద ఇబ్బంది కాదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యక్తిగత ఆర్థిక విషయానికి వస్తే ద్రవ్య లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. కాలంలో నెలవారీ జీతంతో ఉద్యోగాలు చేసే వారి సంఖ్య పెరుగుతుంది. అయితే తక్కువ జీతంతో అనుకోని అవసరాలను తీర్చుకునేందుకు సగటు మధ్య తరగతి ఉద్యోగి పడే బాధలు వర్ణనాతీతంగా ఉంటాయి. అయితే సగటు నెలవారీ జీతం కేవలం రూ.25,000 అయినప్పుడు కోటి రూపాయలు ఆదా చేయడం సాధ్యమేనా? అనే అనుమానం చాలా మంది ఉంటుంది. అయితే చాలా కాలం పాటు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టగలిగితే రూ.కోటి సంపాదించడం పెద్ద ఇబ్బంది కాదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యక్తిగత ఆర్థిక విషయానికి వస్తే ద్రవ్య లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేవలం రూ.25 వేల జీతం ఉన్న వ్యక్తి దీర్ఘకాలంలో కోటీశ్వరుడిగా ఎలా మారాలో? ఓ సారి తెలుసుకుందాం.మీరు రూ. 1 కోటి ఆదా చేయాలంటే పెట్టుబడి పెట్టడానికి సరైన ఉత్పత్తిని కనుగొనాలి. ఈక్విటీ పెట్టుబడి నుండి వచ్చే రాబడులు సాధారణంగా డెట్ సాధనాల కంటే ఎక్కువగా ఉంటాయి. ఈక్విటీలు ఎక్కువ రిస్క్‌తో కూడుకున్నవిగా తెలిసినప్పటికీ దీర్ఘకాలంలో అవి లాభదాయకంగా, అధిక రాబడిని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మీరు రూ. 1 కోటి వంటి ఏకమొత్తాన్ని సేకరించాలనుకున్నప్పుడు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) కి వెళ్లడం మంచిది .

# అరబిందో ఆకర్షణీయం

## క్యూ4లో 80 శాతం పెరిగిన లాభం

హైదరాబాద్, మే 25: అరబిందో ఫార్మా ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను రూ.909 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.508 కోట్లతో పోలిస్తే 79.6 శాతం ఎగబాకినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ. 6,473 కోట్ల నుంచి రూ.7,580 కోట్లకు ఎగబాకినట్లు వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.29 వేల కోట్ల ఆదాయంపై రూ.3,172 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. మొత్తం ఆదాయంలో అమెరికా నుంచి రూ.3,588 కోట్ల ఆదాయం సమకూరగా, యూరప్ నుంచి రూ.1,832 కోట్లు లభించాయి. అలాగే రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం రూ.392 కోట్ల నిధులు వెచ్చించింది. నూతన మార్కెట్లోకి అడుగుపెట్టడం, మార్కెట్లోకి పలు ఔషధాలను విడుదల చేయడం కలిసొచ్చిందని అరబిందో ఫార్మా వైస్-చైర్మన్, ఎండీ కే నిత్యానందా రెడ్డి తెలిపారు.



# ఏప్రిల్‌లో 'ఆటో' అమ్మకాలు అంతంతే

న్యూఢిల్లీ: దేశవాప్తంగా ఏప్రిల్‌లో వాహన విక్రయాలు అంతంత మాత్రంగా సాగాయి. 2024%-%25 తొలి నెలలో మొత్తం 3.38 లక్షల ఆటో మొబైల్ అమ్మకాలు జరిగాయి. అంతకు ముందు ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 3.32 లక్షల యూనిట్లతో పోలిస్తే 1.77% మాత్రమే అధికంగా ఉంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డిమాండ్ తగ్గడం, అంతకు ముందు రెండేళ్ల అధిక బేస్ ప్రభావం ఇందుకు కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ? దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ ఏప్రిల్‌లో 168,089 కార్లు విక్రయించింది. గత ఏడాది ఇదేనెలలో అమ్మకాలు 1,60,529 కార్లతో పోల్చితే 5% వృద్ధిని నమోదు చేసింది. హ్యుందాయ్ గతేడాది ఏప్రిల్‌లో మొత్తం 58,201 వాహనాలను విక్రయించగా, ఈ సంఖ్య 9.5% పెరిగి 63,701 యూనిట్లకి చేరింది. టాటా మోటార్స్ వాహన విక్రయాలు 11.5% వృద్ధి సాధించాయి. ఏప్రిల్‌లో 77,521 వాహనాలు అమ్ముడయ్యాయి. ఇవి ఏడాది ఏప్రిల్‌లో 69,599 యూనిట్లుగా ఉన్నాయి.




# కేంద్రానికి వీఐఎక్స్ గుబులు

## మదుపర్ల భయాలను పోగొట్టే పనిలో మంత్రులు సీతారామన్, జయశంకర్

న్యూఢిల్లీ, మే 15: లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వానికి భారతీయ అస్థిరత సూచీ (ఇండియా వీఐఎక్స్) గుబులు పట్టుకున్నది. విపరీతంగా పెరిగిన ఈ సూచీ.. స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులకు నిదర్శనమని, ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం గెలుపు అంచనాలపై మదుపరులలో ఉన్న ఆందోళనల వల్లే ఈ ఆటుపోట్లంటూ మంగళవారం మెజారిటీ మార్కెట్ నిపుణులు విశ్లేషించిన విషయం తెలిసిందే. అయితే దీనిపై ఏమాత్రం ఆలస్యం చేయకుండా మోదీ సర్కారు ఇటు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను, అటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్‌ను రంగంలోకి దించింది. ఈ క్రమంలోనే జయశంకర్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో, సీతారామన్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో ప్రసంగిస్తూ వీఐఎక్స్‌ను ప్రస్తావించారు. వ్యాపారులు, స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ధైర్యాన్ని నూరిపోశారు.

**పెట్టుబడులు ఆగవద్దని..**

నిజానికి గతకొద్ది నెలలుగా ఈ ఇద్దరు మంత్రుల్ని.. వ్యాపార-పారిశ్రామిక రంగాల పెద్దలను, దేశ-విదేశీ మదుపరులను ఆకట్టుకోవడానికి మోదీ సర్కారు వినియోగించుకుంటున్నది. పెట్టుబడులు ఆగితే అది జనాల్లోకి తప్పుడు సంకేతాలను పంపుతుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతున్నది మరి. ఇక వీఐఎక్స్‌పై జయశంకర్ మాట్లాడుతూ.. ప్రగతికి ఆస్కారమున్న రంగాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, మోదీ ప్రభుత్వం దానికి పెద్దపీట వేస్తుందని వివరించారు. అంతకుముందు రోజు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి స్పష్టమైన, బలమైన మెజారిటీ వస్తుందని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లే అన్ని నిర్ణయాలను స్వేచ్ఛగా తీసుకోగలుగుతుందని చెప్పారు. బీఎస్ఈలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'ఇటీవలి కాలంలో ఒడిదొడుకుల సూచీ హెచ్చుతగ్గుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అన్నారు.

**భయమెందుకు?**

వీఐఎక్స్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పైకి వ్యాపార, పారిశ్రామిక, పెట్టుబడి వర్గాలకు కేంద్రం చెప్తున్నా.. లోపల మాత్రం భయపడుతూనే ఉన్నది. అందుకే మంత్రుల చేత పదేపదే ఈ అంశంపై మాట్లాడుతూ వస్తున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో, ఎంఎస్ఎంఈలతో జయశంకర్, సీతారామన్‌లు సమావేశమవుతుండటం గమనార్హం.

# టెస్లా లోగోను వాడుతున్న భారత కంపెనీ!

గురుగ్రామ్‌లోని టెస్లా పవర్ ఇండియా అనధికారికంగా తమ ట్రేడ్‌మార్క్‌ను వాడుకుంటోందని ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలోని టెస్లా ఇంక్ గురువారం దిల్లీ హైకోర్టులో ఫిర్యాదు చేసింది. టెస్లా పవర్.. టెస్లా ఇంక్ ట్రేడ్‌మార్క్‌ను ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని సంస్థ తరఫు న్యాయవాది చందర్ లాల్ కోర్టును అభ్యర్థించారు. 'గురుగ్రామ్ ఆధారిత కంపెనీ టెస్లా పవర్ ఇండియా.. టెస్లా ఇంక్ ట్రేడ్‌మార్క్‌ను ఉపయోగించడం వల్ల వినియోగదారుల్లో గందరగోళం ఏర్పడుతోంది. కంపెనీ వ్యాపారాలపై కూడా దాని ప్రభావం పడుతోంది. టెస్లా పవర్ బ్యాటరీలకు సంబంధించిన ఫిర్యాదులను తమ వినియోగదారులు పొరపాటుగా టెస్లా ఇంక్‌తో లింక్ చేస్తున్నారు. ఆ ఫిర్యాదులను నేరుగా అమెరికన్ కంపెనీకి ఫార్వర్డ్ చేస్తున్నారు. టెస్లా పవర్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీగా జాతీయ వార్తాపత్రికల్లో అమెరికన్ కంపెనీ లోగోతో ప్రచారం చేసింది. టెస్లా పవర్ 'టెస్లా' ట్రేడ్‌మార్క్ వినియోగానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలి' అని చందర్‌లాల్ వాదనలు వినిపించారు. టెస్లా పవర్ ఈవీ బ్యాటరీలను ఉత్పత్తి చేయదని సంప్రదాయ వాహనాలు, ఇన్వర్టర్లలో ఉపయోగించే లెడ్ యాసిడ్ బ్యాటరీలను విక్రయిస్తుందని వాదించింది. ఈ సందర్భంగా కంపెనీ ఛైర్మన్ కవీందర్ ఖురానా మాట్లాడుతూ..తమ కంపెనీకి యూఎస్‌లో భాగస్వామ్య సంస్థ ఉందన్నారు. అయితే తాము ఎలాంటి ఈవీను తయారుచేయమని స్పష్టం చేశారు. ఈవీ మార్కెట్‌లోకి ప్రవేశించే ఉద్దేశం తమ కంపెనీకి లేదని ఖురానా చెప్పారు. తాము మరో సంస్థ 'ఈ-అశ్వ'తో కలిసి ప్రకటన ఇచ్చినట్లు పేర్కొన్నారు. టెస్లా పవర్ బ్రాండెడ్ ఉత్పత్తుల విక్రయానికి ఈ కంపెనీతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందన్నారు.

# ఒకాయా సరికొత్త ఈ-బైకు

న్యూఢిల్లీ, మే 2: ప్రీమియం ఎలక్ట్రిక్ బైకుల తయారీ సంస్థ ఒకాయా.. దేశీయ మార్కెట్‌కు మరో మోడల్‌ను పరిచయం చేసింది. 'డిస్రప్టర్ పేరుతో విడుదల చేసిన ఈ బైకు ధర రూ.1.40 లక్షలుగా నిర్ణయించింది. (సబ్సిడీ చెల్లించిన తర్వాత). కేవలం కిలోమీటర్‌కు 25 పైసలు ఖర్చయ్యే ఈ బైకు సింగిల్ చార్జింగ్‌తో 129 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఇందుకోసం సంస్థ 6.37 కిలోవాట్ల పవర్ బ్యాటరీని వినియోగించింది. ముందస్తుగా బుకింగ్ చేసుకున్న వెయ్యి మంది కస్టమర్లకు రూ.500 ప్రత్యేక ఆఫర్ అందిస్తున్నది. దీంతోపాటు ఫెర్రాటో మరో బైక్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ బైకు ధర రూ.1,59,999గా నిర్ణయించింది.





# ప్రముఖ టెక్ కంపెనీలో తొలగింపులు, బదిలీలు

ఆల్ఫాబెట్ యాజమాన్యంలోని గూగుల్ ఉద్యోగుల తొలగింపులు, బదిలీలు చేపట్టింది. ఈ విషయాన్నికంపెనీ ప్రతినిధి తెలిపారు. తొలగింపులు కంపెనీ అంతటా ఉండవని, ప్రభావితమైన ఉద్యోగులు ఇతర అంతర్గత ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని గూగుల్ ప్రతినిధి పేర్కొన్నారు. అయితే ప్రభావితమైన ఉద్యోగుల సంఖ్యను వెల్లడించలేదు. ప్రభావితమైన ఉద్యోగులలో కొంత మందిని భారత్, చికాగో, అట్లాంటా, డబ్లిన్ వంటి కంపెనీ పెట్టుబడులు పెడుతున్న కేంద్రాలకు బదిలీ చేయనున్నారు. గూగుల్ తొలగింపులతో ఈ సంవత్సరం టెక్, మీడియా పరిశ్రమలో మరిన్ని తొలగింపులు కొనసాగవచ్చనే భయాలు నెలకొన్నాయి. 2023 ద్వితీయార్థం నుంచి 2024 వరకు తమ అనేక బృందాలు మరింత సమర్థవంతంగా, మెరుగ్గా పని చేయడానికి, ఉత్పత్తి ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు గూగుల్ ప్రతినిధి పేర్కొన్నారు. బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక ప్రకారం.. లేఆఫ్‌లతో గూగుల్ రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ విభాగాలలోని అనేక మంది ఉద్యోగులు ప్రభావితమయ్యారు. ప్రభావితమైన ఫైనాన్స్ టీమ్‌లలో గూగుల్ ట్రెజరీ, వ్యాపార సేవలు, ఆదాయ నగదు కార్యకలాపాలు ఉన్నాయి. పునర్నిర్మాణంలో భాగంగా బెంగళూరు, మెక్సికో సిటీ, డబ్లిన్‌లకు వృద్ధిని విస్తరింపజేస్తామని గూగుల్ ఫైనాన్స్ చీఫ్, రూత్ పోరాట్ సిబ్బందికి ఈ-మెయిల్ పంపారు.




# సిటీ కార్డులు యాక్సిస్ బ్రాండ్‌కు

న్యూఢిల్లీ: యాక్సిస్ బ్యాంక్ బ్రాండ్‌లోకి సిటీ బ్యాంక్ కస్టమర్ల కార్డుల మార్పు ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు సదరు ఖాతాదారులకు సందేశాలు వస్తున్నాయి. సిటీ బ్యాంక్ భారతీయ రిటైల్ వ్యాపారాన్ని యాక్సిస్ బ్యాంక్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే సిటీ బ్రాండ్ కింద ఉన్న కార్డుల రీబ్రాండింగ్ జరుగుతున్నది. ఈ క్రమంలోనే తమ కొత్త ఐఎఫ్ఎస్‌సీని అప్‌డేట్ చేసుకోవాలని కార్డుదారులను యాక్సిస్ బ్యాంక్ కోరుతున్నది. కాగా, కార్డు బ్రాండ్ ఒక్కటే మారనున్నది. సిటీకి బదులు యాక్సిస్ అని వస్తుంది. దాని మీదున్న నంబర్లన్నీ అలాగే ఉండనున్నాయని గతంలోనే యాక్సిస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ అర్జున్ చౌదరి చెప్పారు.

# యూపీఐ ఉన్నా నగదు ఉపసంహరణకే ప్రాధాన్యం

భారత్‌లో యూపీఐ చెల్లింపులు పెరుగుతున్నప్పటికీ గతేడాది ఏటీఎంల నుంచి చేసే నగదు ఉపసంహరణలు 5.51 శాతం పెరిగినట్లు తాజాగా సీఎంఎస్ నివేదిక వెల్లడించింది. దేశ ఆర్థిక వృద్ధి రేటు 9 శాతం పెరుగుతుందని అంచనాలు వెలువడుతున్నా ఆ మేరకు నగదు ఉపసంహరణ మాత్రం పెరగడంలేదని నివేదిక ద్వారా తెలిసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేసిన నగదు ఉపసంహరణల కంటే 2023-24లో చేసిన నెలవారీ విత్‌డ్రాలు సగటున 7.23 శాతం ఎక్కువగా ఉన్నాయి. గతేడాదిలో మెట్రోనగరాల్లో విత్‌డ్రా చేసిన సగటు నగదు అంతకుముందు ఏడాదికంటే 10.37 శాతం పెరిగింది. సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో 3.94 శాతం పెరుగుదల కనిపించింది.భారత్‌లో గతేడాది ఏటీఎంల ద్వారా అధికంగా డబ్బు తీసుకున్న ఉత్తరాది ప్రాంతాల్లో దిల్లీ, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. దక్షిణాదిలో తమిళనాడు, కర్ణాటక ప్రజలు అధికంగా డబ్బు విత్‌డ్రా చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించి 49 శాతం ఏటీఎంలు మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 51 శాతం ఏటీఎంలు సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను సగానికి తగ్గించిన ప్రభుత్వ సంస్థ ప్రైవేట్ రంగ బ్యాంకులకు సంబంధించి 64 శాతం ఏటీఎంలు మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. 36 శాతం ఏటీఎంలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నట్లు తెలిసింది.







## కొత్త ప్రాజెక్టుతో సారా అలీఖాన్..

ఈ మధ్యే 'ఏ వతన్ మేరే వతన్', 'మర్డర్ ముబారక్' లాంటి సినిమాలతో ప్రేక్షకులను పలకరించింది బాలీవుడ్ కథానాయిక సారా అలీఖాన్. మరో మూడు సినిమాలతో రోజుల్ని బిజీగా గడుపుతున్న ఈమె ఓ కొత్త ప్రాజెక్టుని పట్టాలెక్కించినట్లు తెలుస్తోంది. స్పై యాక్షన్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో సారాకి జోడీగా ఆయుష్మాన్ ఖురానా కనిపించనున్నట్లు సమాచారం. ఇంకా పేరు ఖరారు కాని ఈ సినిమాకి ఆకాశ్ కౌశిక్ దర్శకత్వం వహించనున్నారు. కరణ్ జోహార్ నిర్మాత. 'తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమిది. థ్రిల్‌ని పంచే యాక్షన్ సీక్వెన్స్‌లు, వినోదంలో ముంచెత్తే కామెడీ సన్నివేశాలు పుష్కలంగా ఉంటాయి. తొలిసారి జంటగా నటించనున్న సారా, ఆయుష్మాన్‌లు తప్పక మెప్పిస్తారు' అని చిత్ర వర్గాలు తెలిపాయి.



## సరికొత్త పోజులతో మతులు పోగొడుతున్న తెలుగు తారలు..



## ఆ కథపై అమితాసక్తి



ఒక్కసారి కథ నచ్చాక, ఇక సినిమా బాధ్యతంతా దర్శకుడిపై వేసేసి.. ప్రశాంతంగా షూటింగ్ కానిచ్చేస్తుంటారు రామ్‌చరణ్. కానీ దర్శకుడు బుచ్చిబాబు సాన సినిమా విషయంలో మాత్రం రామ్‌చరణ్ పూర్తిగా ఇన్వాల్వ్ అవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం 'గేమ్‌చేంజర్' షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్.. విరామం దొరికితే చాలు, బుచ్చిబాబు సినిమా కథా చర్చల్లో భాగమవుతున్నారట. ఆ కథ బాగా నచ్చడం వల్లే చరణ్ అంత అమితాసక్తి చూపిస్తున్నారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. పేపర్ వర్క్ విషయంలో పూర్తిగా ఇన్వాల్వ్ అవ్వడంతోపాటు పాత్రను అర్థం చేసుకునే పనిలో ఉన్నారట చరణ్. బుచ్చిబాబు కూడా చరణ్‌కి పూర్తిగా సహకరిస్తున్నారట. క్రీడా నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహ్మాన్.

## భన్సాలీ నిర్మాణంలో మృణాల్ చిత్రం!

'సీతారామం', 'హాయ్ నాన్న' విజయాలతో జోరు చూపించింది మృణాల్ ఠాకూర్. కానీ, ఇటీవల ఆమె నటించిన 'ఫ్యామిలీ స్టార్' ఆశించిన ఫలితాన్ని అందించలేదు. దీని తర్వాత ఆమె నుంచి మళ్లీ కొత్త కబురు వినిపించలేదు. అయితే ప్రస్తుతం ఆమె హిందీలో సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో ఓ చిత్రం చేయనున్నట్లు సమాచారం. 'మామ్' సినిమాతో ప్రేక్షకుల్ని మెప్పించిన రవి ఉద్యావర్ దీనికి దర్శకత్వం వహించనున్నట్లు తెలిసింది. సిద్ధాంత్ చతుర్వేది కథానాయకుడిగా కనిపించనున్నారు. ఇదొక భిన్నమైన రొమాంటిక్ డ్రామా కథతో తెరకెక్కనుందని.. దీంట్లో సంగీతానికి ఎంతో ప్రాధాన్యముందని తెలుస్తోంది. అంతేకాదు దీనికి భన్సాలీ స్వయంగా సంగీతమందించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా జూన్ నుంచి చిత్రీకరణని ప్రారంభించు కోనున్నట్లు తెలిసింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038